524098701

# ప్రబోధ 21

మానవత్వమనగ మనసు మాటక్రియయు
అన్నిఒక్కగానే అమరియుండు
మనసునందు వేరు మాటయు క్రియయును
వేరువేరులైన విలువయేమి?

విద్యాధికారులారా! విద్యాబోధకులారా! విద్యార్థులారా!

జీవితము చాలా విచిత్రమైనది. విలువైనది. జీవింపతగినది. శరీరము, మనసు, ఆత్మలకలయికయే మానవత్వము. కర్మలు చేయునది దేహము. తెలుసుకొనునది మనసు. వున్నది ఆత్మ. ఈ ఆత్మనే మనహృదయమునందు వున్న దివ్యత్వం. చేయుట, తెలుసుకొనుట, వుండుట అనే త్రిశక్తులయొక్క తత్త్వమును వ్యక్తము చేయుటయే మన జీవితము. దీనియొక్క తత్వాన్ని మానవుడు అర్థము చేసుకొనటమే మానవత్వముయొక్క తత్త్వము. చేయునది, తెలుసుకొనునది, వుండునది, వేరువేరు అయినప్పటికిని యివన్నియు చేరి మానవుని పూర్ణత్వముగా రూపొందింప చేస్తుంది. మనసు వివిధ గతులయందు, వివిధ మార్గములయందు, వివిధకర్మలను ఆచరించటంచేత దీనినే అంతఃకరణ అనే పేరుతో పిలువబడుతూవచ్చింది. సంకల్పవికల్పములతో కూడటంచేత దానిని మనస్సనియు, నిశ్చయాత్మకమైనదీని వల్ల బుద్ధి అనియు (discrimination) చింతన చేయటంవలన చిత్తమనియు, దివ్యత్వమును వ్యక్తీకరింప చేయటంచేత అహంకారమనియు, మనసు బుద్ధి, చిత్తము, అహంకారము యొక్క స్వరూపమే అంతఃకరణ అని నిరూపిస్తూవచ్చింది.

మనసు వుండటంచేతనే మనిషి అని పేరువచ్చింది. మనయేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః' అని యీ మనసుయొక్క సంకల్పము చేతనే బంధనము, స్వేచ్ఛ అనుభవించకలుగుతున్నాడు మానవుడు. మనసు యెట్టిదో మనిషి అట్టివాడు. యద్భావం తద్భవతి. దీనినే ఆంగ్లమునందు కూడను so think as the man, so is the man. కనుకనే మానవత్వమనేటువంటిది మనసు ద్వారాయేర్పడినది. ఈ అన్నింటికి మూలాధారమైన తత్త్వము ఒకటి కలదు. దానినే ప్రజ్ఞ అని చెప్పుతూవచ్చారు. ప్రజ్ఞ అనగా వివేకమనియు, తెలివితేటలనియు, మేధస్సనియు అనేకవిధములుగా చెప్పబడుతూవచ్చింది. కానీ యిది దీనికి సరైన అర్థములు కాదు. ప్రజ్ఞ అనగా కేవలము బ్రహ్మస్థానమే. ప్రజ్ఞానం బ్రహ్మ అని యీ వేదవాక్యమునందు కూడను చెప్పబడుతువచ్చింది. కనుక యీ ప్రజ్ఞ అనేది శరీరమునందున్న ధాతువునందు, అంతఃకరణయందు, ఆత్మయందు సమత్వముగా వుంటున్నది. ప్రజ్ఞ అనగా constant integrated awareness. ఈ constant integrated awareness అనే దానికే ప్రజ్ఞ అని అంటారు. ఈ ప్రజ్ఞ కల్గటమే మానవత్వానికి సరైన విలువ. ఈ ప్రజ్ఞ ప్రేమమయమైనదిగా వుంటుంది. ఇలాంటి ప్రేమమయమైన ప్రజ్ఞనుండి వచ్చిన (Resound) రీసౌండే సత్యము. దీనినే ప్రతిధ్వని అన్నారు. ఈ ప్రేమమయమైన ప్రజ్ఞనుండి వచ్చిన ప్రక్రియయే అనగా

524098702

కర్మలయొక్క ఆచరణ Reaction అన్నారు. ఇదే ధర్మము అని చెప్పబడుతూ వచ్చింది. ఈ Rebound, Reaction యొక్క మూలాధార తత్వమే Reflection. ఈ Reflection శాంతి. ప్రేమమయమైన ప్రజ్ఞయొక్క Reflection శాంతి. ప్రేమమయమైన రియాక్షనే ధర్మము. ప్రేమమయమైన ప్రజ్ఞయొక్క ప్రతిధ్వనే సత్యము. ఈ సత్య ధర్మ శాంతి ప్రేమలు సరైన రీతిలో అర్థము చేసుకోటమే అహింస. కనుకనే మానవుడు తనయొక్క ప్రజ్ఞా స్థానమునుండి తన కర్మలు ప్రారంభించాలి.

ఈ సత్యమనగా యేమిటి? చూచినది చూచినట్టుగా, చేసినది చేసినట్టుగా, విన్నది విన్నట్టుగా చెప్పటము సత్యమా. కాదు కాదు. ఈ విధమైన సత్యములు చాలా ప్రమాదములు కొనితెస్తున్నవి. ఇది బాహ్యజగత్తునకు మాత్రమే సత్యమని నిరూపిస్తూ వచ్చింది. నిజమైన సత్యము దేశకాల పాత్రలకు అతీతమైనది. కనుక యిట్టి త్రికాల బాధ్యతమైన సత్యాన్ని మనము ఆచరణలో నిరూపించుట చాలా కష్టము. కనుకనే దీనిని వేదాంతము ఋతము అని పేరుపెడుతూ వచ్చింది. ఋతమనగా transendental truth అని. ఈ transendental truth అనేది మానవుని fundamental basis. ఈ సత్యము నాధారము చేసుకొనియే జగత్సంబంధమైన truth ను హృదయపూర్వకముగా మనము ప్రకటితము గావించాలి.

మనసుతో అనగా తలతో ఒక విషయాన్ని చింతించిన తక్షణమే చేతితో పని ప్రారంభించకూడదు. ఇదే ప్రజ్ఞ. హృదయముతో దీనిని పరిశీలన గావించాలి. ఈ thought సరియైనదా కాదా ఆచరించతగినదా ఆచరించతగనిదా అని విచారణ చెయ్యాలి. అప్పుడు యీ హృదయము తృప్తి అయినప్పుడే మనము చేతులతో ఆచరించటానికి ప్రయత్నించాలి. ఇదే నిజమైన యువంటి విలువ. అనగా తలతో మనము విచారించినదానిని హృదయముతో పరిశీలన చేసి తదుపరి చేతితో మనము ఆచరించాలి. ఇదియే విద్యయొక్క ప్రధానమైన అవసరము. Human value అన్నారు. EHV అన్నారు. ఇక్కడ EHV కాదు. 3HV. Head hand and Heart ఈ 3HV చాలా అవసరము. తలతో మనము విచారించినదానిని, హృదయముతో పరిశీలనసల్పి, చేతితో మనము క్రియ ప్రారంభించాలి. దీనినే వేదాంతము త్రికరణ శుద్ధి అని పేరుపెట్టింది.

ఇలాంటి త్రికరణ శుద్ధితో వుండిన భావములు రెండు వుంటున్నాయి. ఒకటి క్రియాభావము రెండవది శాస్త్రభావము. ఈ క్రియాభావమనేదే చాలా అధికమైన శక్తిలో వుంటున్నది. Artistic sense and scientific sense. Secientific sense కంటె artistic sense చాలా అధికముగా వుంటుంది. ఈ sense కే చాలా ప్రధానమైన విలువ యివ్వాలి. దీనినే భావము అన్నారు. ఈ భావమునకు యిచ్ఛాశక్తి చేరాలి. దీనికి చక్కని ఉదాహరణ. ఒక పెద్ద శిల వుంటున్నది. శిల్పి ఆ శిలనుండి సుందరమైన విగ్రహము తయారు చెయ్యాలి. కానీ సుందరమైన శిల్పము శిలలో వున్నదా. లేదు. తన భావమునందున్నది. ఈ భావాన్ని ఆ శిలపైన యిమిడ్చి అనగా యిచ్ఛాశక్తితో ఆ రూపాన్ని ఆ శిలనుండి బయటకు తీస్తున్నాడు ఆ శిల్పి. భావమే వున్నమైతే యీ సుందర విగ్రహమే తయారు కాదు. కనుకనే యిచ్ఛా వంతమైనది. భావము అత్యవసరము. ఈ భావనా శక్తిని, యిచ్ఛాశక్తిని చక్కగా అర్థము చేసుకోటం అత్యవసరము. ఈ రెండింటి యొక్క సమ్మిళితమైన ప్రజ్ఞను అనుభవించాలి.

524098703

ఈనాడు మానవుడు కేవలము భౌతికమైన పరిశోధనలయందే తనకాలమును వ్యర్థము గావించుచున్నాడు. కనుక ఈ పరిశోధనాశక్తి అనేది అవసరమా. ఈ పరిశోధనాశక్తి అనేది కేవలము object కే. పరిశోధనకు ఆధారమైనది ఒకటున్నది. దీనినే అంతర్దృష్టి అన్నారు. ఇదే subject. ఈనాడు వైజ్ఞానిక శాస్త్రము దేశమంతా విరివిగా సంచరిస్తూవచ్చింది. ఈ science ప్రపంచములో అత్యవసరమే. కానీ ఆధారమును వదలి, ఆధేయము కోసమే ఆశించటము చేతయిది అనేకవిధములైన అశాంతిని కలిగిస్తూవుంటుంది. ఈ విజ్ఞానమనేది మానవునికి మితిమీరిన భాగాన్ని అందింపచేస్తున్నాది. ఈ science కు ఆత్మభావముకానీ, మనోవిశ్వాసముగానీ వుండదు. పవిత్రమనే దానిని యేమాత్రము చింతించదు. మానసిక వికాసము, ఆత్మవిచారము లేకపోవటంచేతనే సైన్సు ప్రమాదకరమైనదని అనిపిస్తున్నది. ఈ సైన్సు లోకాన్ని స్వర్గముగా మార్చగలదనే విశ్వాసము అందరియందు అభివృద్ధి అవుతుంది. కాని యిది అసాధ్యము. స్వర్గమంటే యేమిటి? లౌకిక భోగములు అనుభవించటము స్వర్గమా. ఇదే మానవత్వాన్ని ధ్వంసము చేస్తున్నది. మానవుని యందువున్న విలువలంతా కూడను మరుగుపరుస్తున్నది. నిరంతరము పరిశోధనాలక్ష్యమే దీనియొక్క భావముగా రూపొందుతూ వస్తుంది. పరిశోధనలోపల గల్గిన పరిశీలన యింతవరకు ఫలితము అందిస్తున్నది. ఈనాడు వైజ్ఞానికము ప్రతిప్రశ్నకు ఒక ఆన్సరు అందిస్తూనేవుంటున్నది. కానీ యివన్నీ కూడను సరైన ఆన్సరులుగా లేవు. ఇది క్రమక్రమేణా అశాంతికి మూలకారణంగా రూపొందుతూ వచ్చింది. ఈ శాంతిని మనము అనుభవించాలని అనుకున్నప్పుడు యీ సైన్సును మనము సక్రమమైన మార్గములో మనము అనుభవించాలి. దీనికి ఏకమత్యము చాలా అవసరము. సామూహిక కృషియే మన జీవిత ఆధారము. ఈ మానవత్వములో వున్న సమత్వాన్ని మనము కొంతవరకు అర్థము చేసుకోవాలి. సమత్వ భావములను అభివృద్ధి పరచుకోవాలి.

కానీ యీనాడు ప్రాపంచిక సంబంధమైన ఐకమత్యము అత్యవసరమని అందురు కూడను బోధిస్తూనేవుంటున్నారు. కానీ ప్రపంచముయొక్క unity కంటే మొట్టమొదటు గృహము యొక్క unity అత్యవసరము. ఈ గృహము యొక్క unity అభివృద్ధిపరచుకున్నప్పుడే క్రమక్రమేణా గ్రామమునందు unity అభివృద్ధిగాంచగలదు. National Integration అని చెబుతున్నాము. National Integration అన్నదాంట్లో యేమి అర్థము. ఏ చైనావారో, పాకిస్తాన్‌వారో దేశముపైన పడినప్పుడు National Integration అంటున్నాము. ఆ కొంతపని నిలచిపోతూనే ఆ Integration యేమైపోతుందో. అదికాదు. Integration అనేది మన జీవితములో ఒక భాగముగా నిలచిపోవాలి. ఇది మానవతావిలువగా మనము భావించాలి.

దివ్యత్వము ఆత్మతత్వముగా మనము విశ్వసించాలి. అనేకత్వములో వున్న యేకత్వముగా మనము భావించాలి. ఈ unity in diversity అనేది మనము చక్కగా గుర్తించాలి.

Stars are many but sky is one
Bodies are many but life is one

Beings are many but breadth is one
Nations are many but world is one
Religions are many but truth is one

ఇదే నిజమైన ఏకత్వము. కనుక ఏకత్వమనే దానిని మనము హృదయపూర్వకముగా అనుభవించటానికి ప్రయత్నము చేయాలి. విజ్ఞానము అత్యవసరము. ఈ విజ్ఞానము నందున్న ప్రజ్ఞానము కూడా మనము విచారణ చెయ్యాలి. ఈ ప్రపంచమునందున్న సుజ్ఞానము కూడను విచారణ చెయ్యాలి. విజ్ఞాన, ప్రజ్ఞాన, సుజ్ఞానముల సమ్మిళితమైన స్వరూపమే మానవత్వము. ఈ మూడింటియందు యేకత్వాన్ని పొందటమే నిజమైన ప్రజ్ఞ యొక్క తత్వము. ఇలాంటి విద్యను మనము యీనాడు అభ్యసించాలి. నిరంతరము మనము అతి జాగ్రత్తగా మెలగాలి. దీనినే ABC of Life అన్నారు. A-always B-be, C-careful. Always be careful అని దీని యొక్క అర్థము. ఇది మన నిజమైన చదువు. ఈ నిజమైన తత్వాన్ని మనము అలక్ష్యపరచి నిరంతరము carelessగా జీవిస్తున్నాము.

జీవితము చాలా పవిత్రమైనది. పవిత్రము అనేది Latin భాష నుండి వచ్చినది. ఇది విర్ అనే దానినుండి పుట్టినది. విర్ అనగా మానవుడు. కనుక మానవుడు పవిత్రుడని దీని అర్థము. పవిత్రమైన మానవుడు చేయు ప్రతి పని కూడను పవిత్రమైనదిగానే వుండాలి. మానవుని యొక్క సర్వసంకల్పములు పవిత్రముగానే వుండాలి. కానీ యిలాంటి పవిత్రత యీనాడు లోపం అయిపోయింది. ఈ పవిత్రత యీనాడు యెక్కడను కనుపించుటంలేదు. స్వార్థము, స్వప్రయోజనము తప్పు సమత్వమనేది, ఏకత్వమనేది అతి దూరమైపోతుంది. స్వార్థ స్వప్రయోజనములకు కూడను స్వస్తి చెప్పాలి. విశిష్టమైన unity ని మనము అభివృద్ధి పరచాలి. స్వాగతము చెయ్యాలి. ఈనాడు విద్యార్థులు నిత్యజీవితములో యే మాత్రము కూడను సరైన విద్యను అభివృద్ధి గాంచటంలేదు. విషయాన్ని క్రోఢీకరింప చేసుకొనే నిమిత్తమై విద్యనభ్యసిస్తున్నారే కాని ఆత్మప్రబోధ నిమిత్తమై అనే సత్యాన్ని గుర్తించటంలేదు. కాదు కాదు. విద్య మన యొక్క జీవితాధారము. కనుకనే యీ ప్రజ్ఞాతత్వమును మనము చక్కగా గుర్తించి యీ ప్రజ్ఞయందు ఆవిర్భవించిన సత్య ధర్మ శాంతి ప్రేమలను మనము హృదయపూర్వకముగా విశ్వసించి, ఆచరణలో పెట్టినప్పుడే దీని యొక్క ఆనందము లభ్యమౌతుంది.

ఈ మానవ విలువలు మనము గ్రంథములో అభ్యసించేవి కావు. కేవలము బోధనచే మనకు ప్రాప్తించేవి కావు. స్వశక్తితో తన ఆచరణయందే దీనిని అభివృద్ధి పరచుకోవాలి. ఈనాటి ఉపన్యాసాలతో మనిషి ప్రవర్తనలో పరివర్తన జరుగుతుందనేది తప్పు. మానవుని యొక్క ప్రవర్తన అత్యవసరము. మానవుడనగా మనసే. మనసనగా సంకల్పములే. సంకల్పములనగా నిత్యజీవితములో వుండిన పరిణామమే. ఈ పరిణామమునకు ప్రవర్తనే. యీనాడు ప్రపంచము వుండవలసిన రీతిగా వుండలేదంటే దీనికి ప్రవర్తన సరియైన ఆధారము. మానవుడు వుండవలసిన రీతిగా వుండటంలేదు. కనుక యీ ప్రవర్తన మార్చుకున్నప్పుడే అందులో సరియైన విలువలను, ఆనందమును

మనము అనుభవించవచ్చును.

విద్యార్థులారా! ముఖ్యముగా మీరు హృదయాన్ని పరివర్తన చేసుకోవాలి. మీ సమస్త కర్మలు కూడను పవిత్రమైన కర్మలుగా రూపొందింప చేసుకోవాలి. మీ మాటలు మొదలు మీ నడత వరకు కూడను పవిత్రమైనవిగా వుండాలి. దీనితో అభ్యసించే విద్యనే సరైన విద్య. ఈ విద్యయందు వినయము చాలా అత్యవసరము. ఈ విధమైన వినయాన్ని పెంచుకోటమే మానవుని ప్రధాన కర్తవ్యము. ఈ విధమైన పవిత్రమును మనము పెంచుకున్నప్పుడే నిత్యసత్యమైన స్థానాన్ని మనము సులభముగా చేరవచ్చు అందుకోవచ్చు. కనుక మొట్టమొదట మన శరీరాన్ని వంచాలి. ఇంద్రియాల్ని నిగ్రహించుకోవాలి. మనో నాశము చేయాలి. అప్పుడే మనకు సరైన స్థానము లభ్యమవుతుంది. అప్పుడే మనము నిజమైన ఆనందమును పొందవచ్చు. కనుక Bend the body. Mend the senses, End the mind. This is the essential way to attain Immortality. మనకు immortality కావాలంటే మనము immorality ని నిర్మూలము చెయ్యాలి. What is the way to Immortality? Removal of immorality is the only way to immortality. విద్యార్థులు అతి జాగ్రత్తగా వుంటుండి తనయొక్క జీవితములోపల దీనిని మనము అభివృద్ధి చెయ్యాలి. యితరులకు అందించాలి. అప్పుడే విద్యను మనము ఆదర్శప్రాయముగా అనుభవించినవారము, అందించినవారము కాగలము.

విద్యార్థులే కాకుండా అధ్యాపకులు కూడను యీ సత్యాన్ని గుర్తించి ఒకరికి ఒకరికి సన్నిహిత సంబంధ బాంధవ్యమును మనము పెంచుకోవాలి. నిజముగా మానవుని విలువలనేవి మనము నేర్చుకొనేవి కాదు. అవి సహజమైన శక్తులు. కేవలము విద్యార్థులకే కాదు, జగత్తునందు పుట్టిన ప్రతి మానవునికి యీ మానవత్వము అత్యవసరము. ఏ విధముగా యితరులు మనలను గౌరవించాలని ఆశిస్తున్నామో ఆ విధముగా మనము యితరులను మొట్టమొదట గౌరవించాలి. కానీ యితరులు మనలను గౌరవించాలని ఆశిస్తున్నామే గాని మనము యితరులను గౌరవించటము లేదు. కనుక యిది one way traffic కాదు. give and take. give and take. ఇతరులు ఏ విధముగా వుంటుంటే యిది మనము మంచిదని భావిస్తామో ఆ మంచిని మనలో అభివృద్ధి పరచుకోవాలి. మనము యితరులకు చెప్పుటకు పూర్వము మొట్టమొదట మనము దానిని ఆచరించాలి. ఆ ఆచరణ ద్వారానే ప్రచార ప్రబోధము అధికమవుతుంది. ఆచరణలో లేక కేవలము ప్రబోధలు చేసినంత మాత్రమున యిది కేవలము హాస్యాస్పదము అవుతుంది. కనుక మనము యే ఒక్కటి రెండైనా మనము ఆచరించి యితరులకు ఆదర్శముగా అందించుటకు కృషి చెయ్యాలి. ఈ ఆదర్శాన్ని మనము ముఖ్యముగా దృష్టియందు వుంచుకోవాలి. ఈ విద్యార్థులయందిది అభివృద్ధిగాంచినప్పుడు క్రమక్రమేణా విశ్వమంతా యిది ఆదర్శముగా నిరూపించటానికి అవకాశమవుతుంది.

చదివిన చదువులు కేవలము జీవనోపాధి నిమిత్తము కాదు; జీవిత పరమావధి అనే సత్యాన్ని కూడ గుర్తించాలి. Education should be for life not for living. ఈ

524098706

సత్యాన్ని మనము చక్కగా తెలుసుకొనుట ముఖ్యము గుర్తించాలి. కనుక విద్యావిధానము నందు మొట్టమొదటగా మనము గుర్తించవలసినవి రెండు. నేను మానవుడను అనే దానిని విశ్వసించాలి. ఇది కేవలము half truth. ఇంకొక half truth వుంది అదియేమిటి. నేను పశువును కాదు అనేది. I am not animal అనేది half truth. I am human అనేది half truth. ఈ రెండింటి యొక్క చేరికనే మానవత్వము పూర్ణత్వమవుతుంది. నేను మానవుడు మానవుడు అని చెప్పుకుంటూ animal గా మనము ప్రవర్తించుకుంటే మానవుడు యెట్లా కాగలడు, కనుక మనలో చేరిన పశుత్వాన్ని దూరము చెయ్యాలి. ఆ పశుత్వాన్ని దూరము చేయక యెంతకాలము యెన్ని చదువులు నీవు చదివినప్పటికి యిది ప్రయోజనము లేదు.

ఈ education లోపల ప్రధానమైన subjects రెండు commonsense ఒకటి general knowledge రెండవది. ఈ commonsense, general knowledge లేనప్పుడు యెంత టి వైజ్ఞానికుడైనప్పటికి ఒక్కొక్కప్పుడు కొంత అశాంతికి గురికావచ్చు. పూర్ణజ్ఞాని పూర్ణానందముగా వుం టాడు. ఒక చిన్న ఉదాహరణము. భూమికి ఆకర్షణ శక్తి కలదని కనిపెట్టిన వాడు న్యూటన్. యితడు గొప్ప సైంటిస్టు. ఇతను చాలా ఉత్తముడు. నిరంతరము తన పరిశోధనలంతా కూడను ఒకే angle లో జరుగుతూ వుండేది. లేబొరేటరీలోపల కూర్చొని అదే తన లోకముగా భావించుకొనేటువంటి వాడు. ఈ ప్రపంచమునకు సంబంధించిన విషయాలలో యేమాత్రము అతనికి పరిచయము లేదు. కనుక యీ వైజ్ఞానికమనేది కూడను కేవలము ఒకే angle లో పోతే ప్రయోజనము లేదు. Awareness is life. అన్నింటి యందు నతాను గుర్తించాలి. కనుకనే కొన్ని ప్రమాదములు కూడను అధికమవుతూ వస్తున్నాయి. ఈ న్యూటన్ అతిప్రీతిగా ఒక పిల్లిని పెంచుకొనేవాడు. ఆ పిల్లితో చాలా యెక్కువ సంబంధం పెంచుకున్నాడు. అత ను రూమ్ లో పోయి యేదో పరిశోధన విషయం గురించి ఆలోచించే సమయంలో యీ పిల్లి తలుపు వద్దకు వచ్చి మ్యావ్ మ్యావ్ మని అరచేది. ఆ పిల్లి అరచటం చేత తనకి కొంత disturbance గా వుంటుందని చెప్పి దానిని అరచనీయకుండా వుంచేందుకై తలుపుకి ఒక చిన్న రంధ్రాన్ని పెట్టించాడు. దానికి అవసరమైనప్పుడు ఆ రంధ్రము గుండా దూరటం, రూమ్ లోకి రావటం యిక అరచటం మానివే సింది. ఇతనికి చాలా వరకు తృప్తి కల్గింది. కొన్ని దినములైన తరువాత ఆ పిల్లికి రెండు పిల్లలు పుట్టాయి. ఆ పిల్లి రావటానికి ఒకే రంధ్రము వుంది ఇంక యీ రెండు పిల్లలు రావటానికని, carpenter ని పిలిపించి యింకో రెండు రంధ్రములు చేయించాలనుకొన్నాడు. carpenter వచ్చాడు. ఎక్కడ రంధ్ర ములు పెట్టాలి సార్, దేనికోసం పెట్టాలి అని ప్రశ్నించాడు. ఇంతకు ముందు ఒక పిల్లి పెద్దది వుండేది. ఇప్పుడు దానికి రెండు పిల్లలు పుట్టాయి. కాబట్టి రెండు రంధ్రాలు పెట్టమన్నాడు. అప్పుడు carpenter చెప్పాడు సార్, వుండే రంధ్రములోనే మూడూ రావచ్చు కదా. ఒకటి తర్వాత ఒకటి అన్నాడు. అప్పుడు న్యూటన్ అనుకున్నాడు. ఛీ! వాడికి వున్న బ్రెయిన్ నాకు లేకపోయిందే అతనికి వున్న general knowledge నాకు లేకపోయిందే అని అతని నుండి గొప్ప పాఠాన్ని నేర్చుకున్నట్లుగా విశ్వసించాడు. కనుక మనం నేర్చు కోటమంటే, గొప్పవారి నుండే కాదు, ప్రతి వ్యక్తి నుండి మనం నేర్చుకోవలసినవి యెన్నో వుంటున్నాయి.

524098707

ఈనాడు విద్యలధికమైన తక్షణమే నేను గొప్ప విద్యావంతుడనని అహంకారముగా వుంటాము. అది చాలా పొరపాటు. మన యొక్క చదువు యెంతవరకు పోతున్నదంటే Mathematics దాని తర్వాత Physics, తర్వాత Chemistry తర్వాత Biology యింతటితోనే మన చదువు నిలచిపోతున్నది. కాని Theology వరకు మనం పోవటం లేదు. ఆ దైవత్వాన్ని మనం పొందాలి. కనుక మనం కేవలం పదార్థము నుండి వృక్షము. వృక్షము నుండి మానవుని వరకు పోయి మనం జీవితం నిలిపివేస్తున్నాము. అక్కడి నుండి దైవత్వాన్ని చేరటానికి మనం పూనుకోవాలి. అదే నిజమైన చదువు. మానవుని మానవునిగా చిత్రించటము గొప్పతనము కాదు. మానవుని ఆదర్శవంతమైన మానవునిగా, ఉత్తమ మానవునిగా మనము అభివృద్ధి గావించుకోవాలి. ఈనాడు అనేక సిద్ధాంతములు మనము సాధించాము. అనేక పరిశోధనలతో మనము అనేక విధములైనవి తెలుసుకున్నాము. గొప్ప విజ్ఞానవేత్తగా తయారైనాము. కాని మానవతా విలువలు యెన్ని నీవు సంపాయించుకున్నావు. మానవత్వాన్ని యెంత నీవు రక్షించుకున్నావు. ఈ qualities కి values లేదు. దీనికి values మనము సంపాయించుకోవాలి. మానవతా విలువలు మనము పోషించుకోటమే నిజమైన మానవత్వానికి సరియైన అర్థము.

కనుక యీనాడు విద్యాసంస్థలయందు మానవతా విలువలు తప్పనిసరిగా మనము అభివృద్ధిగావించటానికి ఒక స్పెషల్ సబ్జక్ట్‌గా పెట్టాలి. ఈ Human value అనేది లేకపోటం చేతనే యీనాటి విద్యావంతులంతా కేవలం రాక్షసులవలె ప్రవర్తిస్తున్నారు. కనుక నిరర్థకమైన జీవితము పూర్తిగా వ్యర్థమే. మానవత్వంలో వుండే దివ్యత్వాన్ని మనం గుర్తించటానికి మనం ప్రయత్నం చేయాలి.

ఈనాడు అనేకమంది ఉపకులపతులు చేరివుంటున్నారు. వీరందరు కూడను యీవిధమైన నిర్ణయాన్ని చక్కగా సహృదయంతో దీనిని పోషించినప్పుడు యెంతైనా దీనిని మనము అభివృద్ధి గావించినవారమవుతాము. నా వుద్దేశ్యమే మనగా గొప్ప గొప్ప విద్యావంతులు మన భారతదేశములో యెంతోమంది వుంటున్నారు. ఇలాంటివారందరు చేరి యీ యొక్క ఆదర్శవంతమైన మానవత్వాన్ని కొంతవరకు పోషించటానికి ఒక సొసైటిని స్టార్ట్ చెయ్యాలి. ఈ సంస్థ ప్రభుత్వానికి సంబంధం లేకుండా వుండాలి. ఈ ప్రభుత్వముతో సంబంధముగా వున్నప్పుడు మన భావములు మన వుద్దేశ్యములు మన ఆశయములు యేమాత్రము ఫలించలేవు. విద్యాసంస్థలే ఒక ప్రత్యేకమైన ఒక సొసైటీగా వుండాలి. అప్పుడే యీ ఆశయాన్ని చక్కగా అభివృద్ధి గావించవచ్చు. కనుక యిది ప్రత్యేకమైన, స్వతంత్రమైన సంస్థగా తయారుకావాలి. ఈ విధముగా చేసినప్పుడే మన ఆశయాలు మన సిద్ధాంతాలు, మన పవిత్రతను యెంతైన మనము ఆచరణలో పెట్టి ప్రచారంచేయటానికి అవకాశం వుంటుంది. విద్యావంతులకు చాలా గొప్ప గొప్ప భావాలుంటున్నాయి. కాని వారికి స్వతంత్రము లేకపోయింది. వారికి తగినంత స్వతంత్రము నందించాలి. ఈ ఉపకులపతులందరు కూడను యిటువంటి స్వతంత్రమును కోరాలి. Responsibility నిమాత్రం యిస్తున్నారే గాని Rights యివ్వటం లేదు. ఈ Rights and Responsibilities రెండు వుంటున్నప్పుడే light and shadow మాదిరి రెండు వుంటుంటాయి. Light యెక్కడ వుందో అక్కడ shadow

వుంటుంది. Shadow యెక్కడ వుందో అక్కడ light వుంటుంది. ఈవిధమైన Rights and Responsibilities తీసుకున్నప్పుడే మనము యీ యొక్క మానవతా విలువలను యెంతైనా పోషించవచ్చును. ఈవిధమైన ఉద్దేశ్యాలతో, ఐకమత్యముతో మానవతా విలువలు పోషించినప్పుడు భారతదేశము యెంతైనా ఆదర్శవంతమైన దేశముగా రూపొందుతుంది. ప్రతివ్యక్తి యిది నా స్వంతమని అనే వుద్దేశ్యము అభివృద్ధి చేసుకోవాలి. మన దేశము యొక్క పోషణ మనము దృష్టిలో పెట్టుకోవాలి. కేవలము నాది నావారు అనేది నివరకే యిది ప్రయోజనము కాకూడదు. మనది మనవారు అనే వుద్దేశ్యము యెక్కడ పెరగాలి. ఈవిధమైన ఐకమత్యత, పవిత్రత దివ్యత్వము యీ ఆత్మీయతత్వాన్ని మనము క్రోఢీకరించినప్పుడే సరైన విలువలను పోషించగలము.

ఆత్మవిచారణ, మనోవికాసము యీరెండును అత్యవసరము. ఈ మానసిక వికాసాన్ని మనము అభివృద్ధిగావించుకోవాలి. కాని యీనాడు చదువులు అధికమైపోతున్నాయి గాని మనసు చాలా నేరోఅయిపోతున్నది. చాలా సంకుచిత మనస్సుగా తయారౌతుంది. కాదు కాదు విశాలమైన భావాన్ని పెంచుకోవాలి. ఇదే నిజమైన విద్యయొక్క సారము. విద్యయొక్క లక్ష్యము. యీ లక్ష్యాన్ని మనము చేరాలి.

పుట్టిన పట్టేదో పట్టనే పట్టితివి.
పట్టునెగ్గెడి దాక అట్టెయుండు.
కోరినదేదియో కోరనే కోరితివి
కోర్కెచెల్లెడు దాక పోవకుండు.
అడిగినదేదియో అడగనే అడిగితివి
అడిగిన ఇడుదాక విడువకుండు.

ఈ పట్టుదల మానవునిలో వుంటుండాలి. ఇలాంటి పవిత్రమైన విషయాలలో పట్టుదల మనకు అత్యవసరము. ఇది నా కోసము కాదు ప్రపంచ నిమిత్తమై చేసేది. దేశమంతా క్షేమంగా వున్నప్పుడే మన క్షేమం దేశముతో చేరి వుంటున్నది. నా ఆనందము, నా సుఖమే ప్రధానమనుకుంటే యే మాత్రము ప్రయోజనము లేదు. కనుక దేశ క్షేమాన్ని మనము లక్ష్యములో పెట్టుకోవాలి. పవిత్రమైన భారతదేశము యొక్క విశిష్టతను మనము పెంచుకోవాలి.

ఈ ప్రజ్ఞానముతో పాటు ఆధ్యాత్మిక ప్రజ్ఞానము కూడను జోడించాలి. ఈ రెండింటిని negative, positive ల మాదిరి మనము చేర్చుకోవాలి. ఈ కలయిక చేసినప్పుడే సరియైన ఆనందము మనకు లభిస్తుంది. సైన్సు ప్రత్యేకము, ఆధ్యాత్మికము ప్రత్యేకము మనము విభజించరాదు. ఈ రెండింటి యొక్క యేకత్వాన్ని చేసుకోవాలి. మనమందరము ఐకమత్యముగా వుంటుండాలి. సత్సంగాన్ని పెంచుకోవాలి. సత్సంగము చేతనే సద్భావాలు పెరుగుతూ వుంటాయి. ఈ సద్భావముల చేతనే సత్కర్మలు ఆచరించుటకు వీలవుతుంది. కనుకనే యీనాడు మనకు సత్సంగము చాలా అవసరము. కాని దురదృష్టవశాత్తు యెక్కడికిపోయినప్పటికి దుస్సంగము, దుస్సంగము, దుస్సంగమే. ఐన్‌స్టీన్ కూడను అనేక పర్యాయములు చెప్పాడు. Tell me your company I shall tell you what you are. నీ సంఘమును బట్టి నీవు

524098709

వుంటుంటావు. ఈనాడు దుస్సంగాన్ని సులభముగా మనము పెంచుకుంటున్నాము. దుర్భావములను మనము సులభముగా పెంచుకుంటున్నాము. దురుద్దేశాన్ని మనము సులభముగా పెంచుకుంటున్నాము. సద్భావాన్ని సదుద్దేశాన్ని మనము యేమాత్రము పెంచుకొనుటకు ప్రయత్నించుటలేదు. ఈ bad habits అనే విష్ణుణములో మనకు ఆవరించిపోతున్నాయి. కాని పవిత్రమైన భావములు యెంతమాత్రము, యెంత ప్రయత్నించినారాలేకపోతున్నాయి. కారణమేమిటి? నీ సంకల్పము పటుత్వమైనదిగా లేకపోవటమే. ఈనాడు సైన్సుకు మానవుని జీవితము యొక్క సమగ్రతను పెంచే అధికారము లేదు. ఒక్క ఆధ్యాత్మికమునకు మాత్రమే యీ సమగ్రతను పోషించే అధికారముంటుంన్నాది. కనుకనే మొట్టమొదట మానవ విలువలకు ఆధ్యాత్మికము అత్యవసరము. విత్తనము భూమిలో పెట్టి నీరుపోసినప్పుడే మొక్కగా అభివృద్ధి అవుతుంది గాని tin లో పెట్టి నీరుపోస్తే కుళ్ళిపోతుంది. అదే విధముగనే మానవతా విలువలు ఆధ్యాత్మికములో పెట్టినప్పుడే అది అభివృద్ధి కాగలదు గాని కేవలము సైన్సులో నీపడితే యేమాత్రము అభివృద్ధి కాదు. కనుక మానవతా విలువలు పెరగటానికి ఆధ్యాత్మికమనే సాధువము చాలా అవసరము. ఆ ఆధ్యాత్మిక సహాయం లేకపోతే Human value artificial human value అవుతాయి కాని artificial వల్ల వచ్చిన ప్రయోజనమేమిటి Art is outside. Heart is inside. కనుక heart లో నీవు అభివృద్ధి కావాలి. కనుక మొట్టమొదట ఆధ్యాత్మిక భావాన్ని మనము అభివృద్ధిగావించుకోవాలి. అదే మనకు ఆధారము. అదే జీవితమునకు గమ్యము.

అదే సులభముగా brotherhood of man, Fatherhood of God. ఈ రెండింటిని develop చెయ్యాలి. భక్తియిది అత్యవసరము. ఈ devotion లేకుండా పోతే కేవలం ocean. దానిలో మునిగిపోతాము మనము. మన సంసారము అనేటువంటిది యే విధముగా వుంటున్నాదంటే సముద్రాన్ని మథనము చేసినప్పుడు మొట్టమొదట హాలాహలము పుట్టింది. తరువాతనే అమృతము వచ్చింది. ఆ విధముగనే మన జీవితము అనేదానిని చక్కగా మథిస్తే వైరాగ్యము అనేది మొట్టమొదట పుట్టాలి. తరువాతనే ఆనందమనేది లభ్యమవుతుంది. వైరాగ్యము లేకుండా ఆనందము మనకు రాదు. కనుక మొదట వైరాగ్యము మనము అభివృద్ధి పరచుకోవాలి. Detachment అంటే యేమిటి? ఇల్లు, వాకిలి, ఆలుబిడ్డలు వదలి అరణ్యమునకు పోటం కాదు. దుష్టభావాన్ని విసర్జింటమే వైరాగ్యము. అదే నిజమైన వైరాగ్యము. ఆవిధమైన భావాన్ని విద్యార్థులం పెంచుకొని, సమరసమును, సమత్వమును అభివృద్ధిగావించుకోటానికి తగిన కృషి చెయ్యాలి.

విద్యార్థులారా! కేవలము మానవత్వాన్ని అభివృద్ధి చేయలేని విద్యా శాసనములో వున్న నక్కల అరుపుల వంటివే. కనుక మొట్టమొదట మనము character develop చేసుకోవాలి. అందువలననే character is the hallmark of man అని అన్నారు. ఈ పవిత్రతను మనము పెంచుకోవాలి. అది పవిత్రమైన నడతలలోనే మనకు వస్తుంది. మన సంస్థయందు వుండిన విద్యార్థులు కొన్ని రకమైన అభ్యాసములు అభివృద్ధి చేసినప్పుడు యావత్ ప్రపంచానికి వీరి వల్ల ఆదర్శమును నిరూపించవచ్చు.

కనుక విద్యార్థులారా! మీ స్వార్థాన్ని స్వప్రయోజనాన్ని కొంతవరకు త్యాగము చేసి పవిత్రతను విశాలమైన జగత్తునకు, సమాజమునకు తోడునీడగా వుండే కర్మలు మీరు చేతబట్టాలి.

524098710

ఈనాడు అనేక మంది గొప్ప గొప్ప ఉపకులపతులు చేరారు. వీరందరు యీ మూడు దినములు సంప్రదించి సరైన దీనిని వీరు కొంత చాటుటానికి సంసిద్ధులుగా వుంటున్నారు. ఈ అవకాశమును మీరు సద్వినియోగము చేసుకొండి. ఈ పవిత్రతను మీరు అందుకోండి. ఈ పెద్దల వాక్యములను మీరు చక్కగా ఆలకించండి. ఈ సమావేశములంతా కేవలము కాలము వ్యర్థము గావించుకొనే నిమిత్తము యేర్పడినటువంటివి కాదు. ఈ Seminar యొక్క essence ను యావత్ ప్రపంచానికి అందించటానికి మీరు ఒక విధమైన messengers గా వుంటుండాలి. ఈ Seminar కేవలము మూడు దినముల ముచ్చటగా కాలాన్ని గడుపుకోటంకో సంరాలేదు. ఆ గొప్ప గొప్ప వారి గొప్ప గొప్ప భావాల్నంతా యిందులో యిమిడ్చి దీనిని పరిశుద్ధమైన, పవిత్రమైన రూపాలుగా తయారు చేస్తున్నారు. కనుక యీ సదవకాశమును మీరు పురస్కరించుకుని పవిత్రతను మీరు అభివృద్ధిపరచుకొని ఐకమత్యము చేత యావత్ భారతదేశము, సమాజము యొక్క గౌరవాన్ని మీరు కాపాడాలని నేను ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ విరమిస్తున్నాను.